నూతన వధూవరులకు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆశీర్వాదం

నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, సునీత దంపతులు

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 15: సూర్యాపేట మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ కుమార్తె మౌనిక వివాహం విజేశ్ చంద్రతో శనివారం స్థానిక బాలాజీ కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. వివాహానికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, సునీత దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు పరామర్శ..

ఆత్మకూర్.ఎస్: మండలంలోని పాతర్లపహాడ్‌కు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి తల్లి కమలమ్మ అనారోగ్యంతో మరణించగా.. ఆమె కుటుంబ సభ్యులను మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం ఇస్తాళాపురం గ్రామంలో రాచకొండ లక్ష్మమ్మ అనే మహిళ అనారోగ్యంతో మృతిచెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తూడి నర్సింహారావు, సింగిల్ విండో చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ముద్దం కృష్ణారెడ్డి, కసగాని బ్రహ్మంగౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, మాజీ ఉప సర్పంచ్ కొంగలి జానయ్య, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అరెంపుల సైదులు, మండల యూత్ అధ్యక్షుడు తంగెళ్ల మధుసూదన్‌రెడ్డి, తాహేర్‌పాషా, చందు, అంజయ్య, ఇస్తాళాపురం గ్రామశాఖ అధ్యక్షుడు ఇరుగు వెంకన్న, కంచర్ల ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ నివాళి

యాకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

తుంగతుర్తి, ఫిబ్రవరి 15: మండలంలోని రావులపల్లి గ్రామానికి చెందిన చింతకుంట్ల యాకయ్య ఇటీవల తాటిచెట్టు పైనుంచి జారిపడి మరణించారు. శనివారం తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ రావులపల్లి గ్రామంలో యాకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, మాజీ వైస్ ఎంపీపీ శ్రీశైలం, నాయకులు గుండగాని రాములుగౌడ్, కేతిరెడ్డి గోపాల్‌రెడ్డి, నర్సింగ్ నాయక్, బాలాజీ, మనోజ్, ప్రసాద్, పూర్ణ నాయక్, శ్రీను, వెంకటేశ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

17న వృక్షార్చనను జయప్రదం చేయాలి

- డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి

వృక్షార్చన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

నేరేడుచర్ల, ఫిబ్రవరి 15: బీఆర్‌ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 17వ తేదీన చేపట్టనున్న వృక్షార్చన కార్యక్రమాన్ని గ్రామగ్రామాన జయప్రదం చేయాలని డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నేరేడుచర్లలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం వద్ద హరితసేన నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంజమూరి రాజేశ్ ఆధ్వర్యంలో వృక్షార్చన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అప్పిరెడ్డి మాట్లాడుతూ.. వృక్షార్చనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మొక్కలను నాటి సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, బీఆర్‌ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు చిత్తలూరి సైదులు, యల్లబోయిన లింగయ్య, మాజీ గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, నాయకులు చిట్యాల శ్రీను, హుస్సేన్, ఇనపాల పిచ్చిరెడ్డి, శ్రీనునాయక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

టీఐఎన్‌జీఓ జిల్లా కార్యవర్గం ఎన్నిక

టీఐఎన్‌జీఓ జిల్లా నూతన కార్యవర్గం

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 15: తెలంగాణ ఇరిగేషన్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్(టీఐఎన్‌జీఓ) జిల్లా నూతన కార్యవర్గాన్ని శనివారం ఆ సంఘం కార్యాలయంలో టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కే.జానిమియా, దున్న శ్యాం ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. టీఐఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడిగా బి.వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా కె.బలరాం, ఎండీ.జానిమియా, రాజు, పి.రజిత, సెక్రటరీగా ఎన్.రవి, జాయింట్ సెక్రటరీలుగా పి.ప్రసాద్, పి.రంజిత్‌కుమార్, ఎస్‌కే.ఇమ్రాన్, కె.రాములమ్మ, ట్రెజరర్‌గా ఎస్.నవీన్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా సీహెచ్.శ్రీధర్, జి.రాకేశ్‌కుమార్, బి.ప్రతాప్, పి.జానకి, పబ్లిక్ సెక్రటరీగా కె.శ్రీనివాస్‌రెడ్డి, ఈసీ సభ్యులుగా పి.అనిత, ఎండీ.జానీబాబా, టి.వెంకటరమణ, ఆర్.మానస, ఎం.క్రాంతికుమారి, ఎం.ప్రదీప్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో టీఎన్‌జీఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు వెంకటేశ్వర్లు, ఆకాశ్‌వర్మ, అల్లి సతీశ్ పాల్గొన్నారు.

'పోలీసులకు భోజన వసతి కల్పించడం అభినందనీయం'

పోలీస్ సిబ్బందికి భోజన వసతిని ప్రారంభిస్తున్న డీఎస్పీ రవి

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 15: పెద్దగట్టు జాతర విధుల్లో పాల్గొనే పోలీస్ సిబ్బందికి సుధాకర్ పీవీసీ కంపెనీ ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి కల్పించడం అభినందనీయమని డీఎస్పీ రవి అన్నారు. శనివారం దురాజ్‌పల్లి చౌరస్తాలో పోలీసులకు ఏర్పాటు చేసిన భోజన వసతిని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఐదు రోజుల పాటు పోలీస్ సిబ్బందికి టిఫిన్, రెండు పూటలా భోజనం అందించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో సుధాకర్ పీవీసీ ఎండీ మీలా మహదేవ్, సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం..

జాతరకు వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకు సువెన్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డీఎస్పీ రవి శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో సీఐ రాజశేఖర్, చివ్వెంల ఎస్‌ఐ మహేశ్, సువెన్ ఫార్మా ఫ్యాక్టరీ మేనేజర్లు వెంకటరమణ, ఆర్వీ.రమణ, పీవీ.రమణ, ఎన్.వెంకటరమణ, శేషగిరి, టి.శ్రీనివాసరావు, రాంబాబు, దుస్సా సైదులు, మహేశ్, జీవన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం : ఎస్‌ఐ అంతిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఐ అంతిరెడ్డి

చింతలపాలెం, ఫిబ్రవరి 15: సైబర్ నేరాల నియంత్రణపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎస్‌ఐ అంతిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధి దొండపాడు గ్రామంలోని శ్రీ విష్ణు విద్యానికేతన్ స్కూల్‌లో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, మత్తు పదార్థాల నియంత్రణపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎస్‌ఐ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు సాధ్యమైనంత మేర సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలతో విద్యనభ్యసించి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని అన్నారు. సైబర్ మోసాలకు గురైతే 1930 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. మహిళలు, విద్యార్థినులు ఆపదలో ఉంటే 100 నంబర్‌కు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంగీత, రామ్మూర్తి, కళాబృందం సభ్యులు గోపయ్య, గురులింగం, కృష్ణచారి పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

కేవీకేలో సాగు చేస్తున్న మొక్కలను పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

గరిడేపల్లి, ఫిబ్రవరి 15: మండలంలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రాన్ని (కేవీకే) కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కేవీకేలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, రైతులకు అందిస్తున్న సేవలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. సేంద్రియ వ్యవసాయం, పంటల మార్పిడి, సాగులో నూతన టెక్నాలజీపై రైతులకు వివరించాలని కేవీకే అధికారులకు సూచించారు. రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, వ్యవసాయ రంగంలో సుస్థిరతను సాధించేందుకు ఈ విధమైన కార్యక్రమాలు కీలకమన్నారు. కేవీకేలోని అన్ని విభాగాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి జి.శ్రీధర్‌రెడ్డి, ప్రత్యేకాధికారి బి.శ్యాంసుందర్ ప్రసాద్, హుజూర్‌నగర్ ఏడీఏ రవికుమార్, గరిడేపల్లి మండల వ్యవసాయాధికారి ప్రీతం కుమార్, కేవీకే శాస్త్రవేత్తలు డి.నరేశ్, ఎ.కిరణ్, మాధురి, డి.ఆదర్శ్, ఉపేందర్, ఎం.సైదులు, రామిరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఆయిల్‌పాం సాగు చేయాలి..

పెన్‌పహాడ్: రైతులు ఆయిల్‌పాం సాగు చేసి ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ అన్నారు. మండలంలోని సింగారెడ్డిపాలెంలో రైతు రౌతు ప్రభాకర్‌రావు సాగు చేసిన ఆయిల్‌పాం తోట, అంతర పంట పచ్చిమిర్చి తోట, అనంతారం క్రాస్‌రోడ్‌లో రైతు కక్కిరేణి నాగయ్యకు చెందిన 18 ఎకరాల మామిడి తోటను శనివారం కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు. ఆయిల్‌పాం సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. జిల్లా ఉద్యానవన శాఖ, పట్టు పరిశ్రమ అధికారి నాగయ్య, ఉద్యానశాఖ మండల అధికారి మహేశ్, పతంజలి కంపెనీ ప్రతినిధులు శేఖర్, లక్ష్మీనారాయణ, మైక్రో ఇరిగేషన్ ఇంజినీర్ నరేశ్ పాల్గొన్నారు.

ఇంటి పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలి

- అదనపు కలెక్టర్ రాంబాబు

రికార్డులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

మునగాల, ఫిబ్రవరి 15: ప్రజలు ఇంటి పన్నులు చెల్లించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని అదనపు కలెక్టర్ రాంబాబు కోరారు. శనివారం మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామాన్ని ఆయన సందర్శించారు. గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేసి మాట్లాడారు. గ్రామాల్లో 100 శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. రానున్న వేసవి కాలంలో మంచి నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం నర్సరీని పరిశీలించారు. కార్యక్రమంలో తాసీల్దార్ ఆంజనేయులు, ఎంపీఓ దార శ్రీనివాస్, ఏపీఓ శైలజ, ఆర్‌ఐ రామారావు, కార్యదర్శి శ్వేత తదితరులు పాల్గొన్నారు.

'ఆటో కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి'

సూర్యాపేటలోని పాత బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఆటో కార్మికులు

మునగాల, ఫిబ్రవరి 15 : తమకు సంవత్సరానికి రూ.12 వేల భృతి ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏడాది గడిచినా అమలు చేయకపోవడంతో ఆటో కార్మికులకు మండిపడుతున్నారు. దీనికి నిరసనగా మునగాల మండల కేంద్రంలోని గణపవరం ఎక్స్ రోడ్డులో శనివారం మునగాల ఆటో యూనియన్ కార్మిక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ సర్కారు అనాలోచిత నిర్ణయం వల్ల రోడ్డున పడ్డామని, ఆటో ఫైనాన్స్‌లు కట్టలేక, భార్యాపిల్లలను బతికించుకోలేక అష్టకష్టాలు పడుతున్నామని ఆటో కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే రూ.12 వేలు ఇవ్వకపోతే రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షేక్ జాని, గంధం నారాయణ, మండవ కృష్ణ, కోదాటి శ్రీను, తంగెళ్ల వెంకన్న, పాలబిందెల గోపి, రాతికింది వెకన్న, లింగయ్య, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేటలో..

సూర్యాపేట టౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు రూ.12 వేలు ఇస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకోవాలని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఎం.రాంబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ఆటో కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్.యాదగిరి, నాయకులు వి.ఎర్రన్న, ఎన్.లింగయ్య, బీఆర్‌టీయూ నాయకులు రాజు, విష్ణు, అంజిమల్ల రవి, వీరబోయిన బుచ్చయ్య, నవీన్, సతీశ్, పి.సైదులు, యేసు, గోపి పాల్గొన్నారు.

రాష్ట్రంలోని నిరుపేదలందరికీ ఇండ్లు ఇవ్వాలి

- సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

సమావేశంలో మాట్లాడుతున్న మల్లు లక్ష్మి

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 15: రాష్ట్రంలోని నిరుపేదలందరికీ ఇండ్లు ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో వ్యవసాయ కూలీలకు, రైతులకు, మహిళలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. విద్యా, వైద్యం, ఉపాధి రంగాలను నిర్లక్ష్యం చేశారన్నారు. బడ్జెట్‌ను సవరించి అన్ని రంగాలకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో ఆ పార్టీ నాయకులు పల్లె వెంకటరెడ్డి, బ్రహ్మం, సైదులు, వెంకటచంద్ర, జ్యోతి, త్రివేణి, హుస్సేన్ పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదం : సీఐ రాము

కరాటేలో శిక్షణ పొందిన విద్యార్థులతో సీఐ రాము

కోదాడ రూరల్, ఫిబ్రవరి 15: ఆత్మరక్షణకు కరాటే దోహదం చేస్తుందని పట్టణ సీఐ టి.రాము అన్నారు. కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో సుమన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు నెలల శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు శనివారం సీఐ చేతులమీదుగా బెల్ట్‌లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. కార్యక్రమంలో మాస్టర్ సహదేవ్, సైదులు, ఎస్‌కే.బాగ్దాద్, రంగిశెట్టి రంగారావు పాల్గొన్నారు.

బువ్వ పైసలు ఎగ్గొట్టారు..!

- ఎన్నికల సిబ్బందిని భోజన బిల్లులు చెల్లించని అధికారులు
- అప్పులు తెచ్చి వండి పెట్టామంటున్న ఏజెన్సీ మహిళలు

పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి 15 : గతేడాది జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రం సిబ్బందికి అన్నం వండి పెట్టిన మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ఇవ్వాల్సిన డబ్బులను అధికారులు ఎగ్గొట్టారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పీఏపల్లి జడ్పీహెచ్‌ఎస్, గుడిపల్లి ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల విధులు నిర్వహించిన సిబ్బందికి అదే పాఠశాలల్లోని మధ్యాహ్నం భోజన ఏజెన్సీలు భోజనం వండి పెట్టాలని అధికారులు ఆదేశించారు. దాంతో ఆయా ఏజెన్సీల మహిళలు సామగ్రి అరువు తీసుకొచ్చి ఎన్నికల సిబ్బందికి మూడు పూటలా భోజనం వండి పెట్టారు. దీని తాలూకు ఒక్కో ఏజెన్సీ వారికి రూ.6 నుంచి 7వేల రూపాయల ఖర్చు వచ్చింది. వీటికి సంబంధించిన డబ్బులు మాత్రం ఏజెన్సీ మహిళలకు నేటికీ చెల్లించలేదు. ప్రారంభంలో రేపు మాపు అటూ కాలం గడిపిన అధికారులు చివరకు చేతులు ఎత్తేశారు. ఇటీవల రెవెన్యూ ఉన్నతాధికారులకు మొర పెట్టుకున్నా చూద్దాం అని సమాధానం చెప్పినట్లు మహిళలు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని మహిళలు కోరుతున్నారు. ఈ విషయంపై అప్పుడు పని చేసిన ఎంఈఓని సంప్రదిస్తే డబ్బులు ఇవ్వాల్సింది రెవెన్యూ అధికారులే అని సమాధానమిచ్చారు. రెవెన్యూ అధికారులను ఫోన్‌లో వివరణ కోసం ప్రయత్నించినా స్పందించలేదు.

సూర్యాపేట మార్కెట్‌కు రెండు రోజులు సెలవు

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 15: దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతర సందర్భంగా సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌కు ఈ నెల 17, 18 తేదీల్లో సెలవు ప్రకటిస్తున్నట్లు మార్కెట్ సెక్రటరీ సంతోశ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు, వ్యాపారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

కోడి పిల్లలను తరలిస్తున్న వాహనాల అడ్డగింత

కోదాడ రూరల్, ఫిబ్రవరి 15: ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు కోడి పిల్లలను తరలిస్తున్న ఎనిమిది వాహనాలను శనివారం రాష్ట్ర సరిహద్దు వద్ద అధికారులు అడ్డుకున్నారు. బర్డ్ ఫ్లూ విస్తరిస్తున్న తరుణంలో కోళ్ల రవాణాను అరికట్టేందుకు పశుసంవర్ధక, వైద్య శాఖ, పోలీసుల ఆధ్వర్యంలో నల్లబండగూడెం శివారులోని రాష్ట్ర సరిహద్దు రామాపురం క్రాస్‌రోడ్డు వద్ద 65వ నంబర్ జాతీయ రహదారిపై తనిఖీ కేంద్రం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఎనిమిది వాహనాల్లో 17 వేల కోడి పిల్లలను తరలిస్తుండగా తనిఖీ కేంద్రం వద్ద అధికారులు అడ్డుకొని తిరిగి వెనుకకు పంపించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి.పెంటయ్య అధికారులను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తనిఖీల్లో డాక్టర్ సురేందర్, శ్రీనివాస్, శరత్, పవన్ పాల్గొన్నారు.

టాటా ఏస్ వాహనం బోల్తా

- 8 మందికి గాయాలు

అనంతగిరి, ఫిబ్రవరి 15: మండలంలోని బొజ్జగూడెం గ్రామ సమీపంలో టాటా ఏస్ వాహనం బోల్తాపడి 8 మందికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హుజూర్‌నగర్‌కు చెందిన ఏడుగురు కూలీలు శనివారం మండలంలోని బొజ్జగూడెం తండాలో సీసీ రోడ్డు నిర్మాణ పనుల నిమిత్తం టాటా ఏస్ వాహనంలో బయలుదేరారు. బొజ్జగూడెం తండా సమీపానికి రాగానే వాహనం అదుపుతప్పి బోల్తాపడి పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఏడుగురు కూలీలతో పాటు డ్రైవర్‌కు గాయాలవడంతో స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా కోదాడ దవాఖానాకు తరలించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కోదాడ రూరల్, ఫిబ్రవరి 15: విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మల తొలగింపు పనుల కారణంగా మండలంలోని కూచిపూడి, కాపుగల్లు, తొగర్రాయి, చిమిర్యాల, తమ్మర గ్రామాల్లో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ సైదా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

గరిడేపల్లి: మండల కేంద్రంలోని కల్మల్ చెర్వు రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా 33 కేవీ కల్మల్‌చెర్వు ఫీడర్ కింద ఉన్న కల్మల్ చెర్వు విద్యుత్ ఉపకేంద్రం, గానుగబండ ఉపకేంద్రం పరిధిలో ఆదివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు విద్యుత్‌కు సరఫరాకు అంతరాయం కలుగుతుందని అధికారులు తెలిపారు.

'ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి'

తుంగతుర్తి, ఫిబ్రవరి 15: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ యాదవ్ డిమాండ్ చేశారు. గ్యారెంటీలను నెరవేర్చాలని కోరుతూ ఈ నెల 20వ తేదీన తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమ పోస్టర్‌ను శనివారం మండల కేంద్రంలో ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు పూర్తయినా హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఇండ్లు లేని నిరుపేదలకు తక్షణమే మంజూరు చేయాలని, రేషన్ కార్డులు ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో సంజీవ, లక్ష్మయ్య, రవీందర్, శ్రీను, సోములు, యూసుఫ్, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

జాతరలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

- పోలీస్ సిబ్బందికి ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ సూచన

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

చివ్వెంల, ఫిబ్రవరి 15: పెద్దగట్టు జాతర విధుల్లో పోలీస్ సిబ్బంది బాధ్యతతో వ్యవహరించాలని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. జాతర విధుల నిమిత్తం వివిధ జిల్లాల నుంచి వచ్చిన పోలీస్ సిబ్బందితో శనివారం దురాజ్‌పల్లి వద్ద నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని, వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా అనుకోని సమస్య తలెత్తితే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. జాతీయ రహదారి 65పై వాహనాల మళ్లింపు, వాహనాల నియంత్రణ చాలా ముఖ్యమైన విధి అని తెలిపారు. ఆదివారం తెల్లవారుజాము నుంచి జాతీయ రహదారి 65పై వాహనాల మళ్లింపు ఉంటుందని తెలిపారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్లే వాహనాలను నార్కట్‌పల్లి వద్ద నల్లగొండ మీదుగా మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ వైపు మళ్లించనున్నట్లు తెలిపారు. విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలను కోదాడ వద్ద హుజూర్‌నగర్, నల్లగొండ వైపు మళ్లింపు చేయనున్నట్లు వెల్లడించారు. వాహనదారులు గమనించి సహకరించాలని కోరారు. ఈ జాతర విధుల్లో ఇద్దరు ఏఎస్పీలు, 10 మంది డీఎస్పీలు, 35 మంది సీఐలు, 148 మంది ఎస్‌ఐలతో పాటు వివిధ విభాగాల సిబ్బంది కలిపి మొత్తం 2,000 మంది పాల్గొననున్నట్లు తెలిపారు. అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, ఏఆర్ అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి, డీఎస్పీలు రవి, శ్రీధర్‌రెడ్డి, మట్టయ్య, నర్సింహాచారి, సీఐ రాజశేఖర్, ఎస్‌ఐ మహేశ్ పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సురేశ్‌బాబు

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు సురేశ్‌బాబు

నేరేడుచర్ల, ఫిబ్రవరి 15: ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు విమర్శించారు. శనివారం నేరేడుచర్లలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం రుణమాఫీ చేశామని చెబుతుందని, కానీ ఎంతో మంది రైతుల రుణాలు మాఫీ కాక బ్యాంకులు, వ్యవసాయ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏపీజీవీ బ్యాంక్‌లో రుణం తీసుకున్న ఏ ఒక్క రైతుకు కూడా మాఫీ కాలేదని, సుమారు 40 వేల మంది ఈ బ్యాంకుల్లోనే రుణమాఫీ కాని వారు ఉన్నారని తెలిపారు. రైతుభరోసా కూడా చాలామంది అకౌంట్లలో జమ కాలేదన్నారు. హామీలపై స్థానిక మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పందించాలని, లేదంటే బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. బీఆర్‌ఎస్ హయాంలో రైతులు పండగ వాతావరణంలో వ్యవసాయం చేశారని, నేడు ఆ పరిస్థితి కనిపించడం లేదన్నారు. కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. అంతకుముందు సంత్ సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, బీఆర్‌ఎస్ పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు చిత్తలూరి సైదులు, ఎల్లబోయిన లింగయ్య, నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్, మాజీ గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, ఎస్టీ సెల్ నాయకుడు లావుడ్యా శ్రీనునాయక్, హుస్సేన్, పిచ్చిరెడ్డి, సైదిరెడ్డి, రాజేశ్, సుదర్శన్ పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌లపై దుకాణాలను తొలగించాలి

- ఎస్‌ఐ రవీందర్ నాయక్

దుకాణదారులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ

నేరేడుచర్ల, ఫిబ్రవరి 15: పట్టణంలోని మిర్యాలగూడ–కోదాడ ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న ఫుట్‌పాత్‌లను ఆక్రమించిన దుకాణదారులు స్వచ్ఛందంగా దుకాణాలను తొలగించుకోవాలని ఎస్‌ఐ రవీందర్ నాయక్ సూచించారు. శనివారం మున్సిపల్ సిబ్బందితో కలిసి దుకాణాల యజమానులను కలిసి మాట్లాడారు. రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అందరూ స్వచ్ఛందంగా దుకాణాలను తొలగించుకోకపోతే మున్సిపల్ సిబ్బంది తొలగిస్తారని హెచ్చరించారు.

ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి

కోదాడలో సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బంజారా నాయకులు

సూర్యాపేట, ఫిబ్రవరి 15: బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్‌ను జయంతిని శనివారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మఠంపల్లిలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నేరేడుచర్లలో బీఆర్‌ఎస్ పార్టీ ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు లావుడ్యా శ్రీనునాయక్ ఆధ్వర్యంలో జయంతిని జరిపారు. గరిడేపల్లి మండలంలోని లుంబాతండాలో, మోతె మండలంలోని రాంపురం తండాలో, ఆత్మకూర్.ఎస్ మండలంలోని బొప్పారం తండాలో, తుంగతుర్తి మండలంలోని రామన్నగూడెం తండా, దేవునిగుట్ట తండా, గుడి తండాలో, అర్వపల్లి మండల కేంద్రంలో, కోదాడలో సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ నియోజకవర్గ కన్వీనర్ బానోతు బాబునాయక్ ఆధ్వర్యంలో, సూర్యాపేటలో గిరిజన న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో, బంజార ట్రస్ట్ అధ్యక్షుడు లునావత్ పాండునాయక్ ఆధ్వర్యంలో, సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

'ఎస్సారెస్పీ నీటితో చెరువులను నింపాలి'

ఆర్‌ఐ స్వప్నకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

ఆత్మకూర్.ఎస్, ఫిబ్రవరి 15: ఎస్సారెస్పీ నీటితో మండలంలోని చెరువులు, కుంటలు నింపాలని కోరుతూ మండలానికి చెందిన పలువురు రైతులు శనివారం స్థానిక తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్‌ఐ స్వప్నకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇఫ్టూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, ఏఐకేఎంఎస్ నాయకుడు పోరండ్ల దశరథ మాట్లాడుతూ.. ఎస్సారెస్పీ నీళ్లు సక్రమంగా అందక పంటలు ఎండిపోతున్నాయని, రైతులు అప్పుల పాలయ్యే పరిస్థితి నెలకొందన్నారు. వారబందీ పద్ధతిలో నీటిని విడుదల చేస్తుండడంతో కాల్వ ముందు భాగాలకే నీరు అందుతుందని.. దీంతో కొందరు నీటిని ఇష్టారాజ్యంగా వాడుకుంటున్నారని తెలిపారు. కాల్వలపై లష్కర్లు లేకపోవడంతో పాటు తూముల మరమ్మతులు చేయక నిండిన చెరువులు, కుంటలే మళ్లీ మళ్లీ నిండుతున్నాయన్నారు. ఆత్మకూర్.ఎస్, మోతె మండలాల చివరి ఆయకట్టు వరకు నీళ్లు ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య, డేగల వెంకటకృష్ణ, శ్రీను, పి.ఎల్లయ్య, నాగయ్య, గురువయ్య, సామ వెంకటరెడ్డి, డి.పరమేశ్, ఎం.వెంకన్న, ఎస్.నరేశ్, ఈదుల వీరయ్య, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

నల్లబండగూడెంలో బండలాగుడు పోటీలు

పోటీలను ప్రారంభిస్తున్న డీసీసీబీ మాజీ చైర్మన్

కోదాడ రూరల్, ఫిబ్రవరి 15: మండలంలోని నల్లబండగూడెంలో చిన్నగట్టు జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన ఎడ్ల బండలాగుడు పోటీలను డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యరమాల సుశీలబెంజిమెన్, తుమాటి వరప్రసాద్‌రెడ్డి, అమరనాయిని వెంకటేశ్వర్ రావు, ప్రగడ వెంకటేశ్వరరావు, యరమాల శ్రీను, ముండ్రా రంగారావు, ఇర్ల సీతారాం రెడ్డి, శరభయ్య, గంగవరపు లక్ష్మణ్‌రావు, మేకల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.